
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం 11.03.2025

**విలేఖరులు కావలెను**



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

## కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా..

తాము కులగణన చేసినందునే ఇతర పార్టీలు సైతం సామాజిక సమతుల్యత పాటించాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. తాము 39 సార్లు కాకుంటే 99 సార్లు పోతాం ఢిల్లీకి పోతాం తప్పేంటని ప్రశ్నించారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్‌ఎస్ చూస్తోందని ఆరోపించారు. సందర్భం వచ్చినప్పుడు తాము ఢిల్లీలో ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ పై విమర్శలు చేయడానికి ప్రత్యేక హోదా ఎందుకని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిలో తాను సరిపోనా అని నిలదీశారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా కేసీఆర్ ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చానని స్పష్టం చేశారు.

- కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేనే.. ఓడగొట్టిందీ నేనే
- పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిందీ నేనే
- నాది ముఖ్యమంత్రి స్థాయి.. ఆయనది మాజీ సీఎం స్థాయి
- కేసీఆర్ చెల్లని రూపాయి.. ఆయన గురించి మాట్లాడటం వృథా
- బీఆర్‌ఎస్‌కు తెలంగాణతో సంబంధం లేదు
- కేంద్రం నుంచి వచ్చిన నిధులపై కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధం కావాలి

2లో



# 99 సార్లైనా పోతాం తప్పేంటి?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



# సీఎం సహాయనిధి పేదలకు వరం

### నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

కలంజ్యోతి, నిర్మల్ : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన, ప్రజా పాలన అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అబ్దుల్ హాది,వివిధ మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి, ఓడ్నాల రాజేశ్వర్, బొల్లోజి నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గంగోని భూరాజ్, కొండ శ్రీనివాస్, ఈటల శ్రీనివాస్, గాజుల రవి కుమార్, నల్లూరి పోశెట్టి, అయ్యన్నగారి పోశెట్టి, సబా కలీం, అతీక్ అహ్మద్, కత్తి సురేష్, ప్రతాప్ రెడ్డి, మజర్ ఖాన్, చిరంజీవి, షెట్పల్లి సంతోష్, ముత్యం, ముత్యం రెడ్డి, సత్యపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# రక్షిత మంచినీటిని అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

కలంజ్యోతి, నిర్మల్ : ప్రజలకు రక్షిత మంచినీటిని అందించటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'అమృత్' పథకాన్ని అమలు చేస్తుందని, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలో రూ.62.5 కోట్ల కేంద్రప్రభుత్వ నిధులతో తాగునీటి అమృత్ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ఈ పథకం కింద అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత పాలకులు నిర్మల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని ఎన్నికలు వచ్చినప్పుడల్లా బూటకపు హామీలు ఇచ్చి ఓట్లు దండుకున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనని ఆశీర్వదించిన నేపథ్యంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా పట్టణంలో ఏస్టీపీ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.42 కోట్లు మంజూరుకు కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, ఆకుల కార్తీక్, సుంకరి సాయి, సాధం అరవింద్, నవీన్, నరేందర్, శంకర్ పతి, సూరి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు క్రీడల్లో పాల్గొనాలి

### నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** మహిళలు క్రీడా పోటీలలో పాల్గొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కొండాపూర్ సమీపంలో నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా పోటీల కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి మహిళ తన సామర్థ్యా న్ని ప్రదర్శించి విజయాలను సాధించాలన్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్ మహిళలతో కలిసి చెస్, క్యారం, టెన్నిస్ ఆటలను ఆడారు. కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.




### ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకూ

## గ్రూప్స్ ఫలితాలు ఆపాలి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ కడారి ప్రభాస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు, గ్రూప్ 1, 2, 3తోపాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, మండల సురేందర్, చెప్యాల ప్రకాష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జీ మాట్ల వెంకటస్వామి మాదిగ, రేణికుంట్ల భిక్షపతి, వేల్పుల పాపక్క, ఐలపాక స్వామి, తాడూరి చిరంజీవి, మట్టెడ లింగయ్య, తూముల స్వామి, గడిపే అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# 99 సార్లైనా పోతాం తప్పేంటి?

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**కలంజ్యోతి, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చెల్లని రూపాయని వ్యాఖ్యానించిన సీఎం రాష్ట్రానికి పనికొచ్చే అంశాలను ప్రస్తావించాలని మీడియా ప్రతినిధులకు సూచించారు. మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి అనేక అంశాలను మీడియాతో పంచుకున్నారు. బడ్జెట్ లో ప్రాజెక్టులకు కేటాయించే నిధులు పరిమితంగానే ఉంటాయన్నారు. కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని గతంలో మోదీ హామీ ఇచ్చినందునే తాము అడుగుతున్నామని స్పష్టం చేశారు. మెట్రో తానే తెచ్చానన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెబుతున్నందునే తాము నిధులు తీసుకురమ్మని కోరుతున్నట్లు వివరించారు. జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణకు అడ్డు పడుతున్నది ఈటల రాజేంద్రనేకదా? అని ఎదురు ప్రశ్నించారు. భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నప్పుడు కేంద్ర అధికారులుకానీ, మంత్రులుకానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి చర్చించాలి కదా అని నిలదీశారు. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కూడా ఎందుకు కిషన్ రెడ్డి హాజరు కావడంలేదని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్ బాధపడతాడనే కిషన్ రెడ్డి రాలేదా ? అని నిలదీశారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధినే అన్ని ప్రాంతాలకు విస్తరించాలని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు.

**ఏపీతో సమస్య వచ్చేది కాదు..**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7.11 లక్షల కోట్లు మొత్తానికి నెలకు రూ.6500 కోట్లు అప్పులు కడుతున్నామన్నారు. రెండో పంట సాగు అంచనాకు మించి 55లక్షల హెక్టర్లలో సాగు అయ్యినట్లు వివరించిన సీఎం అందుకే అక్కడక్కడ నీటి కొరత ఏర్పడిందన్నారు. మేడిగడ్డ నీరు లేకుండానే అత్యధికంగా పంట సాగు చేసామన్న ఆయన తాను చెప్పేది అంతా అధికారిక లెక్కనేనని వివరణ ఇచ్చారు. పదేండ్లు కాలంలో కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టి ఉంటే ఇప్పుడు ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదని వ్యాఖ్యానించారు.

**వర్గీకరణ చేస్తే ఎలా అన్యాయం జరిగింది?**

మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవమే కానీ బీజేపీ నాయకుడిలా ఆయన మాట్లాడితే ఎలా అని నిలదీశారు. గతంలో ఎప్పుడో ఇచ్చిన నోటిఫికేషన్లకు ఇప్పటి ఎస్సీ వర్గీకరణ వర్తించదని, ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని వివరించారు. తాను వర్గీకరణ చేస్తే ఎలా అన్యాయం జరిగిందని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎం మాట్లాడుతున్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు.



## ఘనంగా మడేళేశ్వర స్వామి కల్యాణోత్సవం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో సోమవారం మడేలేశ్వర స్వామి కల్యాణోత్సవం కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రజక సంఘం పెద్దలు రసమయి బాలకిషన్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, నాయకులు కుమార్ యాదవ్, శ్రీనివాస్, రమేష్, నర్సయ్య, రాజు, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఏలేటి విస్తృత పర్యటన

**కలంజ్యోతి, నిర్మల్ :** బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ నియోజకవర్గంలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్ మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు సుమారు 280 చెక్కులను అందజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పెళ్ళైన ఆడబిడ్డలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. దిలావర్ పూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం మండలంలో 31 మంది కల్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. గ్రామంలో పలు ఆలయాలకు, సంఘ భవనాలకు, అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, తక్కల రమణా రెడ్డి, ముత్యం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జంగం వీరేష్, శైలేశ్వర్, చంద్రకాంత్, మండల అధ్యక్షులు నర్సా రెడ్డి, సుధాకర్ రెడ్డి నర్సయ్య, భూమేశ్, రాజలింగం, నిరంజన్ రెడ్డి, దీక్షిత్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



**కలంజ్యోతి, మంచిర్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన అంబటి పద్మ తన భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, తాను గతంలో మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి శిక్షకురాలిగా, రైతు సంఘాల శిక్షకురాలిగా, ఎన్నికల సర్వేలో సైతం పని చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన బార్ల కాంతమ్మ తాను ధరణి పోర్టల్లో చేసుకున్న దరఖాస్తును పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన పోతురాజుల పోచయ్య తనకు అక్కలపల్లి గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి వచ్చిన తరువాత లావుని పట్టాగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన లింగం రేవతి తాను అంగన్వాడీ టీచర్ గా పని చేసి పదవీ విరమణ పొందానని, ఈ క్రమంలో తనకు రావలసిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్, అసరా ఫించన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన సంబారి అంజయ్య తనకు గల పట్టా భూమి నిషేధిత జాబితాలో చూపుతుందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్ద్ గ్రామానికి చెందిన బియ్యాల నిరోష తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా గ్రామ శివారులోని భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమికి తమకు అసైన్మెంట్ పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థికి గాలి శుభాకాంక్షలు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించబడిన విజయ శాంతిని ఆమె నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి విజయశాంతిని శాసనమండలికి పంపిస్తున్నందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో మెదక్ పార్లమెంట్ ఎంపీగా పనిచేసిన విజయశాంతి ప్రజల్లో మంచి పేరు ఉన్న వ్యక్తిగా ఉన్నారన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేయాలి

**కలంజ్యోతి, నిర్మల్ :** సోన్ మండలం పాక్ పట్ల గ్రామంలో గతంలో శంకుస్థాపన చేసిన పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటును స్థానిక ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వెంటనే ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రారంభించి రైతులను ఆదుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ కు మెమోరాండం ఇచ్చారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.



# బల్వంతాపూర్ శివారులోని చెరువులో మట్టి తవ్వకాలు?

## దర్జాగా ఇటుక బట్టిలకు తరలింపు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామ శివారులోని రేగులకుంట చెరువులో అక్రమంగా కొందరు మట్టి త్రవ్వకాలు చేపడుతు న్నారు. మట్టి త్రవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో బీసీబీ, ప్రోక్లైన్ ఏర్పాటు చేసుకొని పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇటుక బట్టీలకు మట్టి తరలిస్తున్నట్లు, అయితే అధికారులు, పోలీసులు పట్టించుకో వడంలేదని పలువురు స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని మట్టి నా ణ్యతతో కుడింది కావడంతో కొందరు నేతల అండదండలతో గుట్టు చప్పుడు కాకుండా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గత వారం రోజులుగా తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో మట్టి త్రవ్వకాలు చేపడుతున్నట్లు, పోయిన ఆదివారం కంటిన్యూగా మట్టి తరలిస్తుండడంతో సమాచారం అందుకున్న పోలీసులు 10 గంటల సమయంలో చెరువు వద్దకు చేరుకున్నారు. అంతలోపే జేసీబీ, టిప్పర్లతో వారు పరారైనట్లు పోలీస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి తెలిపారు. అయితే పోలీసులు వస్తున్నట్లు వారికి ముందే సమాచారం ఎలా అందిందంటూ పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, సంబధిత అధికారులు నిఘా పెట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## కోనాపురం శ్రీలక్ష్మీనరసింహస్వామి

# దేవాలయానికి తలుపులు అంతజేత

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా కోనాపురం గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ గర్భగుడికి తలుపులను సోమవారం దాతలు గొటుకుల సంపత్‌శ్రీలత అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని తమ ఇంటి నుండి డీజే సప్పులతో ఊరేగింపుగా దేవాలయానికి చేర్చారు. అనంతరం కుటుంబ సభ్యులు గొటుకుల సంపత్‌శ్రీలత, వెంకటేష్‌జ్యోతి, వంశీ, తనీష్, ఆధ్యశ్రీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకృష్ణచార్యులు దాతలను, వారి కుటుంబ సభ్యులకు లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో దాతల బంధుమిత్రులు గూడ శ్రీనివాస్‌సుమలత, నరేష్, రవి, కొమరస్వామి, గ్రామస్తులు తాటికొండ జనార్ధన్, మాజీ ఉప సర్పంచ్ మండలం నరసింహరాములు, కళ్లెపు రాజశేఖర్, బోనాల యాకయ్య, నర్సయ్య, బ్రహ్మయ్యచారి, లింగమూర్తి చారి, గోవింద్, కొమ్మలు, రాజిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే భారత దేశంలోని మహిళలందరూ కూడా విద్యాభివృద్ధి ద్వారానే అభివృద్ధి చెందుతారని విశ్వసించి, సమాజం దేశం అభివృద్ధి చెందుతుందని నిర్విరామంగా కృషి చేశారు. భర్త సహకారంతో ఎన్నో పాఠశాలలు మహిళల కోసం ఏర్పాటు చేసి ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎన్ని విమర్శలను తట్టుకొని మహిళల విద్యాభివృద్ధికై కృషిచేసిన సావిత్రిబాయి పూలేకు ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, డ్యాగల సారయ్య, హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, అప్పని బిక్షపతి, మాడుగుల అశోక్, కూన యాదగిరి, ప్రజా గ్రంథాలయంలోని పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మిలియన్ మార్చ్ డేను అధికారికంగాగుర్తించాలి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మిలియన్ మార్చ్ తెలంగాణ ఉద్యమకాలంలో 2011 మార్చి 10 ఉద్యమకారులకు, ప్రజలకు మానసిక స్థైర్యాన్ని ఇచ్చింది. మిలియన్ మార్చ్ కి 14 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో భీమదేవరపల్లి మండల జేఏసీ నేతలు నాటి సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ పాలకుల ఆంక్షలకు తట్టుకొని, నిర్బంధాలకు ఎదురొడ్డి, అరెస్టులను ఎదురించి, లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ట్యాంక్ బండ్‌పై గర్జించిన మార్చి 10ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డ్యాగల సారయ్య మాట్లాడుతూ, ప్రపంచ ప్రజా ఉద్యమాల సరసన తెలంగాణ ఉద్యమాన్ని నిలిపిన ప్రజా విప్లవమే మిలియన్ మార్చ్ అని అన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, ఎదులాపురం తిరుపతి, ఉమామహేశ్వర్, అప్పని బిక్షపతి, బేరే యాదగిరి, తాడూరి చిరంజీవి, కూన యాదగిరి, మాట్ల వెంకటస్వామి, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావి అంబేద్కర్

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** యావత్ ప్రపంచ దేశాలు కీర్తింపబడే గొప్ప మేధావి బీఆర్ అంబేద్కర్ అని జీవన్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి అగౌరవం జరిగిన నేపథ్యంలో విగ్రహానికి జీవన్ రెడ్డి క్షీరాభిషేకం చేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమాన పరిచిన నిందితులు ఎవరైనా వెంటనే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచంద్ర రెడ్డి, జగిత్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు, ధర్మపురి ఏఎంసీ డైరెక్టర్ రవి, మాజీ సర్పంచ్ రాజయ్య, ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ విమల, సుధాకర్, మాజీ సర్పంచ్ జమున, రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నల్ల స్వామిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరీష్, జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, అసాది, రాజన్న, లవన్, తిరుపతి, అప్పల స్వామి, వాసం శ్రీనివాస్, గోపన్న, మహేష్, మాజీ కౌన్సిలర్స్ నక్క జీవన్, మొగిలి, సింగరావు, నక్క విజయ్, నక్క రమేష్, గంగారాం, శేఖర్, చందు, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకూ సాగునీరు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**కలంజ్యోతి, మంచిర్యాల :** వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, వ్యవసాయ సాగులో చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ రాహుల్ బొజ్జలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి వ్యవసాయ సాగులో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేసవికాలంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి పంట సాగు కొరకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే 15 రోజులలో ప్రాజెక్టుల పరిధిలో లోతట్టు ప్రాంతాల వరకు వ్యవసాయ సాగుకు నీటిని అందించేందుకు ప్రణాళికబద్ధంగా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ద్వారా పంట సాగులో చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంటల సాగులో వ్యవసాయ, వ్యవసాయ విస్తరణాధికారులతో రైతులకు అవసరమైన మెళకువలు అందిస్తూ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ.డి. శ్రీనివాస్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### సమన్వయంతో పని చేయాలి

**కలంజ్యోతి, జగిత్యాల :** పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు సమాచారం అందుతుందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం, ఎండిపోవడం తగ్గించాలని మంత్రి ఆదేశించారు. సమావేశంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత, జిల్లా ఇరిగేషన్ అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి శ్రీహరిరావు

# దంపతుల విరాళం



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీదేవి దంపతులు రూ.1,01,116 విరాళాన్ని అందించారు. శ్రీసుదర్శన చక్ర సహిత రాజగోపుర కలశ ప్రతిష్ఠాపన వేడుకల్లో శ్రీహరిరావు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి ఈ విరాళం అందించారు. స్వామివారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లింగన్న, ఏనుగు లింగారెడ్డి, సామ వికాస్ రెడ్డి, కాలగిరి గంగారెడ్డి, బాపయ్య, ప్రతాప్ రెడ్డి, సల్కం శేఖర్, నర్సారెడ్డి, ఉమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూమేష్, కరుణాకర్ రెడ్డి ఉన్నారు.

# ఎడ్యుకేషన్ హబ్‌గా జగిత్యాల

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రం ఎడ్యుకేషన్ హబ్ గా మారిందని విద్య అభివృధికి తనవంతుగా ఎల్లవేలా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలో పూర్తయిన నర్సింగ్ కళాశాలను ప్రారంభించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2018 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గత ముఖ్యమంత్రిని కోరి మెడికల్ కాలేజీ సైతం సాధించుకున్నామని పేర్కొన్నారు. రాయికల్ మండలంలో కస్తూర్బా పాఠశాలకు రూ.4కోట్లతో నూతన భవనం మంజూరు అయిందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ లు మంజూరు చేయటంతో పాటు రూ.5 కోట్లతో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ స్కిల్ యూనివర్సిటీ అనుబంధంగా టీఆర్ నగర్ లో ఏర్పాటు చేస్తున్నామనితెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లో ప్రభుత్వం ఏర్పడగానే అమ్మ ఆదర్శ పాఠశాలలు మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. న్యూ హైస్కూల్ లో రూ.10లక్షలతో మౌలిక సదుపాయాలకు జిల్లా కలెక్టర్ చొరవ చూపి నిధులు మంజూరు చేశారని, రాష్ట్రంలో రెసిడెన్షియల్ పాఠశాలలు బీసీ ఎస్సీ మైనార్టీ అద్దె భవనంలో ఉండగా ముఖ్యమంత్రి అన్ని జిల్లా లో నూతన భవనాలు మంజూరు చేశారన్నారు. రూ.200 కోట్లతో జగిత్యాల చల్ గల్ వాలంతరీ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. బడ్జెట్ సైతం విడుదల చేశారని చెప్పారు. జగిత్యాల నియోజకవర్గంలో విద్య అభివృధి కోసం ఎల్లప్పుడూ తనవంతుగా కృషి చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో జగిత్యాల అభివృద్ధి చేస్తామన్నారు.



# ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడూ పరిష్కరించాలి

## కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో,అదనపు కలెక్టర్ బి, ఎస్ లత, ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీ తనిఖీ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని పీహెచ్ సీలో ఓపీ, ల్యాబ్ ను డీఎంహెచ్ఓ రజిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్ఎంలతో ఏన్‌సీడీ రిస్క్రీనింగ్, ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్, అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది జిల్లా వైద్యాధికారిని సన్మానించారు. పెద్దలింగపూర్ లో నూతనంగా నిర్మించిన పీహెచ్ సీ భవనాన్ని సందర్శించి, దాని ప్రారంభోత్సవానికి కలెక్టర్, ఎమ్మెల్యే అనుకూలమైన తేదీని ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బీ.శరణ్య, జీ.జీవనజ్యోతి, జిల్లా డీడీఎం కార్తీక్, హెచ్ ఈఓ లింగం, సీహెచ్ఓ శాంత, హెచ్ ఈఓ రమణప్రసాద్, పీహెచ్ఎన్ తారాభాయ్,హెల్త్ సూపర్వైజర్ జవహర్, సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

**కలంజ్యోతి, రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల పట్టణంలో 34వ వార్డుకు చెందిన తాటికొండ సుజాత ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఆ వార్డు మాజీ కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ సోమవారం సుజాత కుటుంబ సభ్యులను పరమర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వార్డ్ పెద్ద మనుషుల చేతులమీదుగా అందించారు. సుజాత మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## ఆర్థికసాయం అందజేత

**కలంజ్యోతి, గీసుగొండ :** మండలంలోని రామపురం గ్రామానికి చెందిన నాగపురి శ్రీను ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రజా సేవకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్లం మర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్, రడం శ్రీధర్, రాగిరి రాజేందర్, దిద్దే శ్రీను, బమ్మగని రాజు, బొమ్మగని కుమారస్వామి, వీరప్పన్, దౌడు రాజు, దౌడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన ఆకుల లక్ష్మీ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. ఈ మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, సాయి, కటకం వినయ్, బాబు ఉన్నారు.



# సీపీని కలిసిన కలెక్టర్

**కలం జ్యోతి, మంచిర్యాల :** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బదిలీపై వచ్చిన అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్., డీఐజీని రామగుండం పోలీస్ కమిషనరేట్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# రెండు తలలతో కోడిపిల్ల

**కలంజ్యోతి, మల్యాల :** జన్యు లోపం వల్ల రెండు తలలతో మనిషి, జంతువు జన్మించడం చూసి ఉంటారు.. కానీ ఓ చోట గుడ్డు నుంచి కోడి పిల్ల రెండు తలలతో బయట పడింది. జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని కొండగట్టుకు చెందిన సిక్కుల శారద తాను పెంచుకుంటున్న కోడిని గుడ్లతో సహా పొదిగేసింది. సోమవారం పొదిగేసిన గుడ్లను చూసి ఆశ్చర్యపోయింది. అందులో ఓ కోడి పిల్ల రెండు తలకాయలతో ఉండడాన్ని గమనించిన ఆమె కుటుంబ సభ్యులకు, చుట్టు పక్కల వారికి తెలిపింది. రెండు తలలతో జన్మించిన కోడి పిల్లను వారు ఆసక్తిగా చూశారు. అయితే సాయంత్రం వరకు ఆ కోడి పిల్ల మృతి చెందింది.

# పోలీసు కుటుంబాలకు ఆసరా

## ఎస్పీ అశోక్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు పోలీసు శాఖ ఆసరాగా ఉంటుందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధి నిర్వహణలో గుండె పోటుతో మృతి చెందిన రమణ కుటుంబానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం, కార్పస్ ఫండ్ కింద మంజూరైన రూ.7,56,000 సంబంధించిన రెండు చెక్కులను హెడ్ కానిస్టేబుల్ రమణా భార్య, కుమారుడికి అందజేశారు. రమణా కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందాల్సిన బకాయిలను త్వరితగతిన అందజేసే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ఏదైనా సమస్య వస్తే నేరుగా సంప్రదించవచ్చున్నారు. కార్యక్రమంలో ఏవో శశికళ, బి సూపర్ ఇండెంట్ నయీమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారానికి చర్యలు**

ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.




# రాజన్న క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

**కలంజ్యోతి, వేములవాడ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన సోమవారం రావడంతో రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చిన భక్తులు తొలుత ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. అనంతరం ధర్మదర్శనం, ప్రత్యేక దర్శనం, కోడెమొక్కు క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



